క్లుప్తంగా

పారిశుధ్య పనులు తనిఖీ



పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: పారిశుధ్య కార్మికులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆదేశించారు. పట్టణంలోని పలు కాలనీల్లో కార్మికులు చేస్తున్న పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రైనేజీల్లో ఉన్న చెత్తను తీసి ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. వార్డ్ ఆఫీసర్స్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడతా

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడతానని గౌడ సంఘం అంతర్గాం మండల అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం అంతర్గాం మండల నూతన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు కోట రవిగౌడ్ అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి మేర్గు నరేశ్‌గౌడ్ (పెద్దంపేట), ఉపాధ్యక్షుడు బుర్ర వెంకటస్వామిగౌడ్(కుందనపల్లి), పులి లక్ష్మణ్ (లింగాపూర్), సహాయ కార్యదర్శి బూరుగు రవిగౌడ్ (ముర్మూర్), కార్యదర్శి గోర్క సంతోష్ (ఎగ్లాస్‌పూర్), రేగుంట సతీశ్‌గౌడ్ (పొట్యాల), సభ్యులు మడ్డి మహేశ్ (బ్రాహ్మణపల్లి), పూర్లెల్ల సతీశ్ (గోలివాడ), తోడేటి తిరుపతి (మద్దిర్యాల), గంగాధరి సతీశ్ (సోమనపల్లి) ఉన్నారు.

ఈజీఎస్ పనుల రికార్డులు పరిశీలన



జూలపల్లి: గ్రామాల్లో ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను గురువారం ఎస్సార్పీ సాయిలు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గడిచిన 19 నెలల్లో చేసిన పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఆడిటింగ్ చేసి నమోదు చేసుకున్నారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్, కంప్యూటర్ ఆపరేటర్, ఎఫ్‌ఏ, కార్యదర్శి సతీశ్, డీఆర్పీలు ఉన్నారు.

వ్యవసాయ విద్యార్థుల స్టడీటూర్



పెద్దపల్లిరూరల్: హైదరాబాద్ నుంచి మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలోని పొలాలను సందర్శించారు. వ్యవసాయ విద్యార్థులకు కీటక శాస్త్రవేత్త భాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి అలివేణి, ఏఈవో స్పందన పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామంలో గరుడాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ నిర్మాణానికి గురువారం సర్పంచ్ కొంకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస, మాజీ సర్పంచు ఈద సత్యనారాయణరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అర్చక పూజారులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

సుల్తానాబాద్: పట్టణంలోని అనాథలు, అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ప్రభాస్ ఫ్యాన్స్ నాయకులు చాతాల శివ తెలిపారు. పట్టణంలోని అనాథలు రోడ్డుపై చలికి వణుకుతున్న దృశ్యాన్ని చూసి చలించిన ప్రభాస్ ఫ్యాన్స్ గురువారం అనాథలకు దుప్పట్లు అందజేశారు. ప్రభాస్ ఫ్యాన్స్ శివ, నిఖిల్, రాకేశ్, ప్రసాద్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

కమాన్‌పూర్: కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజిరెడ్డి అన్నారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రిలో గురువారం లయన్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ నూతనంగా కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి రామకృష్ణరెడ్డి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం రామకృష్ణరెడ్డిని సన్మానించి అవార్డు అందజేశారు.

ఫొటో స్టోరీ



నిర్లక్ష్యానికి నిదర్శనం

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో చెత్తపై పారిశుధ్య విభాగం అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. మార్కండేయకాలనీలోని స్టార్‌మౌంట్ ఆస్పత్రి పక్కన ప్రధాన రహదారిపై వారంరోజులుగా చెత్త తొలగించలేదు. దీంతో కుప్పలుగా పేరుకుతోంది. ఆస్పత్రి పక్కన పేరుకుపోతున్న చెత్తతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. దుర్వాసన వ్యాపిస్తున్నప్పటికీ చెత్తను తొలగించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బల్దియా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



కాలువ పూడ్చి.. రోడ్డు కబ్జా చేసి!

జ్యోతినగర్: పేదల నివాసం కోసం కేటాయించిన స్థలానికి సంబంధించిన 100 ఫీట్ల రోడ్డు స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు చదును పనులు చేస్తూ భూమిని ఆక్రమిస్తున్నారు. రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ నుంచి మేడిపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు వరకు గతంలో 100 ఫీట్ల రోడ్డు కోసం సింగరేణి సంస్థ రహదారి కోసం భూమిని సేకరించారు. ఇటీవల ఈ రోడ్డు స్థలంలో కొంతమేరకు రోడ్డు వేసి మిగతా స్థలాన్ని వదిలి వేశారు. ఇదే అదునుగా భావించిన కొందరు రోడ్డు పక్కన ఉన్న కాలువను సైతం పూడ్చివేసి భూమిని ఆక్రమించుకుంటున్నారు. గురువారం రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తున్న క్రమంలో కొందరు వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించడం మానుకోవాలని కోరగా వారితో దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. రోడ్డు స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రామగుండం లయన్స్‌క్లబ్‌కు స్టార్ అవార్డు



అవార్డుతో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

కోల్‌సిటీ: రామగుండం లయన్స్ క్లబ్ సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు స్టార్ అవార్డు వచ్చింది. రామగుండం లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు స్టార్ అవార్డును జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి ప్రకటించారు. గురువారం కరీంనగర్ రేకుర్తిలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు కళావతి, కోశాధికారి మనీషా, జాయింట్ సెక్రటరీ ఉమారాణి, ఉపాధ్యక్షురాలు జయప్రదకు అవార్డు అందజేశారు.

ఉచిత డయాబెటిస్ శిబిరం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని తెనుగువాడలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ శిబిరం నిర్వహించారు. 62మందికి ఉచితంగా పరీక్షలు చేసినట్లు క్లబ్ రీజినల్ చైర్మన్ అశోక్‌కుమార్, కార్యదర్శి పిట్ట వెంకటేశ్ తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా మెడికల్ కళాశాల



మాట్లాడుతున్న చందర్

జ్యోతినగర్: రామగుండం ప్రాంతం చరిత్రలో నిలిచిపోయేలా సీఎం కేసీఆర్ మెడికల్ కళాశాల మంజూరు చేశారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మున్నూరుకాపు ఆత్మీయ మహాసభలో ఆయన మాట్లాడారు. మున్నూరుకాపుల సంక్షేమానికి సొసైటీ నిర్మాణం చేద్దామని, అందరూ ఐక్యంగా ఉండి ఎన్నికల్లో తనను దీవించి గెలిపించాలని కోరారు. నాయకుడు కౌశికహరి, కార్పొరేటర్లు, మున్నూరు కాపు సంఘ నాయకులు ముచ్చకుర్తి చంద్రమౌళి, తోట వేణు, ఇనుముల సత్యం పాల్గొన్నారు. అలాగే ముర్మూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపు కొమురయ్య యాదవ్, రాజు, అంతర్గాంకు చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

అవ్వా.. పింఛన్ వస్తోందా

జ్యోతినగర్: 'అవ్వా నీకు పింఛన్ వస్తోందా' అని ఎమ్మెల్యే చందర్ ఓ వృద్ధురాలని అడగగా.. బిడ్డా నాకు నెలకు రూ.2వేలు వస్తున్నాయి అని చేతివేళ్లతో చూపించింది. గురువారం ఎన్టీపీసీ రామగుండం లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

సమాధుల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖనిటౌన్: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల క్రిస్టియన్ సమాధుల వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. సమాధులకు పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. కార్పొరేటర్ నడిపెల్లి అభిషేక్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని: పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి బండ రాజయ్య, పాతపెల్లి మల్లయ్య, సంతోష్, లాలయ్య, గుర్రం సౌందర్య, ముక్కెర భారతి, నీలం మధునమ్మ, మణెమ్మ, కిషన్, రాజేశ్వరి, ఆరెల్లి తిరుమల, బొడ్డు శారద, భీముని నిర్మల బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరు



ఓటు అభ్యర్థిస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో మూడోసారి ప్రతిపక్షాలకు భంగపాటు తప్పదని బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఎలిగేడు మండలం ధూళికట్టలో గురువారం ఇంటింటా ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 60గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మేస్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వర్‌రావు, జెడ్పీవైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ నరినేని సుధాకర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.ఖలీల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, ఎంపీటీసీ సావిత్రమ్మ, నాయకులు భూసారపు రమేశ్, కప్పల ప్రవీణ్, కొమురయ్య, తిరుపతిరెడ్డి, డాక్టర్ కనుకయ్య, మహేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

గోదావరిఖని: రాబోయే ఎన్నికల్లో న్యూఇండియా పార్టీని గెలిపిస్తే ఆధార్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పౌరసత్వ బంధు పథకం కింద రూ.5వేల నగదు సాయం అందిస్తామని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేపీరాజు అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కుటుంబాలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రతీ కుటుంబానికి రూ.12లక్షలు ఇస్తామన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రామగుండం నియోజకవర్గ అభ్యర్థిగా వేముల అశోక్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ, కొమురయ్య పాల్గొన్నారు.

✦5న గౌడసంఘం ఆత్మీయ సమావేశం

గోదావరిఖని: గౌడసంఘం ఆత్మీయ సమావేశం 5న స్థానిక బృందావన్‌గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు ముంజ మల్లాగౌడ్, కోట రవి తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

✦బీజేపీ నాయకుల సంబరాలు

కమాన్‌పూర్: బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డికి టికెట్ ప్రకటించడంపై మండల కేంద్రంలో పార్టీ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు జంగెపెల్లి అజయ్, నాయకులు మచ్చగిరి రాము, దండె లక్ష్మీనారాయణ మల్లారపు అరుణ్, బర్ల సదానందం, కొయ్యడ సతీశ్ పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం: బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డిని ప్రకటించడంతో గురువారం ముత్తారంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ అభ్యర్థి సునీల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్, నాయకులు అమ్ము శ్రీనివాస్, కెక్కర్ల మహేశ్, రాజమల్లు, నాయకులు ఉన్నారు.

✦సీఎం సభకు తరలిన నాయకులు

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాదయాత్రకు ధర్మారం మండలం నుంచి వేలాది మంది పార్టీ నాయకులు, మహిళలు తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి తరలివెళ్లారు.

✦పోలింగ్‌పై అవగాహన

రామగుండం: బూత్ కమిటీ సభ్యులుగా కొనసాగే అభ్యర్థులు మెలకువలు పాటించాలని కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ సూచించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యుల విధి విధానాలు, పోలింగ్ ఏజెంట్లకు ఓటింగ్ విధానంపై సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నియామకమైన వారికి నియామకపత్రాలు అందజేశారు. పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, కిరణ్‌కుమార్‌గౌడ్, సతీశ్‌గౌడ్, ఓదెల రాజమౌళి, ఎండీ.గౌస్‌పాషా పాల్గొన్నారు.

✦కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం కాళేశ్వరం దేవస్థానంలో మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు గెలవాలని పూజలు చేశారు.

✦ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి

రామగిరి: ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కోరారు. సెంటినరీకాలనీలో సర్పంచ్ అల్లం పద్మతో కలిసి మహిళలకు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మ్యాదరబోయిన కుమార్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

✦ఇంటింటా బీఎస్పీ ప్రచారం

ఓదెల: మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లె గ్రామంలో బీఎస్పీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ జిల్లా కోశాధికారి ఎండీ రియాజ్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్నగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా రాబోయే ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉషకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

చాయ్ పోస్తా ఓటు పట్టేస్తా..



గోదావరిఖని: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి గురువారం ప్రధాన చౌరస్తాలో చాయ్ విక్రయిస్తూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బంగారు తెలంగాణ బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం



ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

జూలపల్లి: రాష్ట్రం సాధించిన బీఆర్‌ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లెలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా గ్రామంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దాపూర్‌లో గ్రామశాఖ నాయకులు గంగయ్య, కృష్ణమూర్తి, వెంకటేశ్, శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు దుగ్యాల వెంకట్రావు, బడుగు ఈశ్వర్, రేచవేని శ్రీనివాస్, కన్నం రమేశ్, మేర శ్రీనివాస్, పద్మశాలీ సంఘం నాయకులు యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని రైల్వేస్టేషన్ ఏరియా, భరత్‌నగర్, శివాజీనగర్, రైల్వే కాలనీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ ప్రతినిధి బదావత్ సారయ్యానాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ముత్తారం మండలంలో..

ముత్తారం: మండలంలోని మచ్చుపేటలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్ మేడగోని సతీశ్‌గౌడ్, ఎంపీటీసీ ఒద్ది తిరుమలతిరుపతి పాల్గొన్నారు.

పనిచేసే నాయకులను ఎన్నుకోండి

కమాన్‌పూర్: పనిచేసే నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్ నీలం సరిత, ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, ఇంతియాజ్, నాయకులు రామారావు, కృష్ణమూర్తి, తిరుపతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆదరించండి

రామగిరి:వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని పార్టీ మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్ కోరారు. మండలంలోని లద్నాపూర్, రత్నాపూర్ గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బడికల విజయ, పల్లె ప్రతిమ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, లద్నాపూర్ ఎంపీటీసీ ఉమ, నాయకులు అశోక్, ప్రశాంత్, సత్యారెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

'వీర్లపల్లిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తా'



ప్రచారంలో మక్కాన్‌సింగ్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రచారం చేశారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీర్లపల్లి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి గ్రామస్తులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇప్పించేలా చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తొమ్మిదేళ్లు గడిచినా డబుల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వకుండా, ఉద్యోగాలు కల్పించకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ గుల్ల మల్లికార్జున్ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఇందిరమ్మకాలనీని దత్తత తీసుకుంటాం

జ్యోతినగర్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రామగుండం కార్పొరేషన్‌లోని 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీని దత్తత తీసుకుంటామని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కాలనీలో మడిపెల్లి మల్లేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అందించడమే లక్ష్యమని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే ఇసుక, బూడిద, ఉద్యోగాలు అమ్ముకొని సంపాదించుకున్న డబ్బుతో ఓటుకు రూ.10వేలు ఇచ్చి ఓట్లు కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. 25 ఏళ్లుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి కానరావడం లేదు



ప్రచారంలో సోమారపు సత్యనారాయణ

రామగుండం: 'కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలో గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి కానరావడం లేదని, అభివృద్ధి అంతా నా హయాంలోనే జరిగింది' అని ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. అవినీతి రహిత పాలన కావాలనుకునే ఓటర్లు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ మేయర్ జాలి రాజమణి, సోమారపు లావణ్య, కోదాటి ప్రవీణ్, రాపోలు కుసుమకుమారి, రాయమల్లుగౌడ్, మంచికట్ల భిక్షపతి, అఫీజ్, సంపంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్, వేంనూర్ గ్రామాల్లో ప్రచారం చేసిన సోమారపు సత్యనారాయణకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు సోమారపు అరుణ్‌కుమార్, సోమారపు లావణ్య, పత్తి సంజీవ్, కల్లెపు బాలాజీరావు, మాదాసు రాజేశం, కొండ నారాయణ, కునారపు రమేశ్, వేల్పుల మల్లేషం, పనాస లింగయ్య, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు గురువారం ఆర్జీ–2 ఏరియా సీఐటీయూ నాయకులు కలిశారు. కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు, ఆర్జీ–2 డివిజన్ అధ్యక్షుడు భూమయ్య, కార్యదర్శి లక్ష్మీనారాయణ, రామన్న, రవి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎలిగేడు వైస్ ఎంపీపీ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

ఎలిగేడు: మండల వైస్ ఎంపీపీ బుర్ర వీనస్వామిగౌడ్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు మామిడాల రమేశ్ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి అభ్యర్థి విజయరమణారావు కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ఎలిగేడు గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం మంచిరామికి చెందిన కురుమ సంఘం సభ్యులు, వార్డు సభ్యులు పలువురు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు నివాసం వద్ద పార్టీలో చేరారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాగూర్‌ను గెలిపించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, నాయకుడు శ్రీనివాస్ కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 9న పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాగూర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రజలు తరలిరావాలని కోరారు.

ఇంటింటి ప్రచారం

రామగిరి: మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబును గెలిపించాలని గురువారం సెంటినరీకాలనీలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి, ఎంపీటీసీ గణపతి, పట్టణ అధ్యక్షుడు సత్యం, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఇంటింటా దీపాలు



ప్రశాంత్‌రెడ్డికి గజమాల వేస్తున్న నాయకులు

ఓదెల: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటా దీపాలు అని పెద్దపల్లి ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడెం, బాయమ్మపల్లె గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. మహిళలు, గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికారు. పెద్దపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, రైతుసమన్వయ సమితి మండలచైర్మన్ కావటి రాజు, ఓదెల టెంపుల్ డైరెక్టర్ మ్యాడగొని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచులు తొల్సురి కొంరయ్యయాదవ్ , గోవిందుల ఎల్లస్వామి, నాయకులు పెండం శ్రీకాంత్ , పిట్టల అరుణ్‌కుమార్, గొస్కె గణేశ్, కుమార్ లు పాల్గొన్నారు.